క్లుప్తంగా

నియామకం



రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా హామీద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పకిడే కిరణ్, కొత్తపల్లిగోరి టౌన్ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, గండ్ర యువసేన అధ్యక్షుడు సుమన్, గ్రామ యూత్ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు నీలాంబరం, కానుగంటి శ్రీనివాస్, అశోక్, ఐలయ్య, సంతోష్, శంకర్, కమలాకర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ వసూళ్లకు పాల్పడలేదు'

కాటారం: దళితబంధు విషయంలో ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడలేదని ప్రతిపక్షాలకు సంబంధించిన అగ్రవర్ణాల నాయకులు తనపై కుట్రలు పన్నుతున్నారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు భూపెల్లి రాజు అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాజు మాట్లాడారు. దళితబంధు విషయంలో దళితుల నుంచి తాను అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు మావోయిస్టులు విడుదల చేసిన లేఖను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక దళితుడిని అయిన తాను తన వర్గానికి చెందిన ప్రజల వద్ద వసూళ్లకు ఎలా పాల్పడుతానని అన్నారు. దళిబంధు వసూళ్లకు తనకు ఎలాంటి సంబంధం లేదని రాజు అన్నారు. త్వరలో వాస్తవాలు బయటకు వస్తాయని కుట్రలకు పాల్పడుతున్న వారి బాగోతం బయటపెడుతానని హెచ్చరించారు.

గుడుంబా పట్టివేత

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో తోడే లక్ష్మి ఇంట్లో తనిఖీ చేసి ఆరు లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ సోమవారం తెలిపారు. గుడుంబాను ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేయగా గుడుంబా లభించినట్లు తెలిపారు. గుడుంబాను సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

ఇద్దరికి గాయాలు

కాళేశ్వరం : జాతీయ రహదారి 353(సీ)పై ఏర్పడ్డ గుంతల్లో బైక్ అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో ఇద్దరికి గాయలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మహదేవపూర్ మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయ ప్రధాన రహదారి గుండా పెద్దాపూర్ గ్రామానికి చెందిన గట్టు సమ్మయ్య, రాపర్తి శ్రీనివాస్ కలిసి బైక్‌పై మహదేవపూర్ నుంచి ఇంటికి వెళ్తున్నారు. అయ్యప్ప టెంపుల్ వద్ద జాతీయ రహదారిపై ఏర్పడ్డ గుంతల కారణంగా బైక్ ఒక్కసారిగా అదుపు తప్పి బోల్తా కొట్టి కింద పడ్డారు. దీంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జాతీయ రహదారిపై భారీ గుంతల కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నా ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల మంజూరుపై హర్షం

భూపాలపల్లి రూరల్: గతేడాది వరద బీభత్సానికి భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి ఎత్తిపోతల పథకం ట్యాంకు, మోటార్లు దెబ్బతిన్నాయి. మరమ్మతుల కోసం దీంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చొరవతో ప్రభుత్వం రూ.34.20 లక్షలు నిధులు మంజూరు చేయించడంపై మోరంచపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని మార్కెట్ మాజీ చైర్మన్ చాడ రఘునాథరెడ్డి తెలిపారు.

పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలి



చిట్యాల: అనుమతి పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సీజ్ చేయాలని సీఐ మల్లేష్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో చిట్యాల, మొగుళ్లపల్లి ఎస్సైలకు వాహన తనిఖీలపై తగు జాగ్రత్తలు వివరించారు. అనంతరం మండలకేంద్రంలో శివాజీ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అందులో భాగంగా ఐదుగురిపై డ్రంకెన్‌డ్రైవ్ , సరైనా అనుమతి పత్రాలు లేకుండా నడుపుతున్న పది వాహనాలకు చలానా విధించారు. మరోసారి రోడ్డుపై అనుమతి లేని వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని పేర్కొన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలను నడపరాదని అన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రావన్‌కుమార్, అశోక్, ఎండీ. శాఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మోహనరావు



మంగపేట: అకినేపల్లిమల్లారంలో.. చైర్మన్ రమేశ్



కమలాపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసరెడ్డి

దళారులను నమ్మి మోసపోవద్దు

ములుగు రూరల్: రైతులు పండించిన పంటలను అమ్ముకునే క్రమంలో దళారులను నమ్మి మోసపోకూడదని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ములుగు చైర్మన్ బొక్క సత్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రాంచంద్రాపూర్, కొడిశలకుంట, నిమ్మనగర్, శ్రీనగర్ , దేవనగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 33 రకాల సన్న ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, డైరెక్టర్లు కిషన్, సూరం రమేష్, వెల్పూరి సత్యనారాయణరావు, మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది ఓదెలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంచర్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ..

మండలంలోని ఇంచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఇంచర్ల, జంగాలపల్లి, బరిగలానిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చిక్కుల రాములు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

వాజేడు: ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని సొసైటీ అధ్యక్షుడు యగ్గడి అంజయ్య అన్నారు. వాజేడు సొసైటీ ఆధ్వర్యంలో మండలంలో పది ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. పేరూరులో కొనుగోలు కేంద్రాన్ని పారభించిన అంజయ్య మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు. మండల పరిధిలోని వాజేడు, పూసూరు, ఎడ్జర్లపల్లి, ప్రగళ్లపల్లి, ఘణపురం, శ్రీరామ్ నగర్, చెరుకూరు, కడెకల్, ధర్మవరం, పేరూరు గ్రామాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సంఘ సెక్రెటరీ సత్యనారాయణ తెలిపారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపురం(కె): ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపురం సొసైటీ అధ్యక్షుడు చిడెం మోహనరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉప్పేడు వీరాపురం, ఆలుబాక, సూరవీడు, వెంకటాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యం పండించిన పంటను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలో విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, రైతులు అట్టం సత్యనారాయణ, లక్ష్మయ్య, విజయ్, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో మంగపేట రైతుసేవా సహకార సంఘం (ఎఫ్ఎస్‌సీఎస్) ఆధ్వర్యంలో అకినేపల్లిమల్లారం, బోరునర్సాపురం, తిమ్మంపేట, వాడగూడెం, చెరుపల్లి, రాజుపేట, నర్సింహాసాగర్ తదితర గ్రామాల్లో ఏర్పాటు 11 ధాన్యకం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాగా, ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ తోట రమేశ్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, సీఈఓ జగన్నాథరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. అలాగే మండలంలోని కమలాపురంలో శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అకినేపల్లిమల్లారం మాజీ సర్పంచ్ వత్సవాయి శ్రీధర్‌వర్మ, ఎడ్లపెల్లి నర్సింహారావు, చదలవాడ శ్రీను, మైల శ్రీను, పూసాల కనకం, మైల జయరాంరెడ్డి, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, పూజారి నరేందర్, మంచాల సతీష్, మడి శోభన్, గొని రమేష్ యగ్గడి అర్జున్ స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



ములుగు రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సత్తిరెడ్డి



వాజేడు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అంజయ్య

ధర తగ్గించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): హార్వెస్టర్ల ద్వారా వరి కోసినందుకు నిర్దిష్టమైన ధర నిర్ణయించాలని కోరుతూ.. సోమవారం ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఎన్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కుంజా మహేశ్ మాట్లాడుతూ.. వరి కోత యంత్రాలకు నిర్దిష్టమై ధర నిర్ణయించక పోవటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఎకరానికి టైర్ల మిషన్‌కు రూ.2600, చైన్ మిషన్‌కు రూ.3500 తీసుకుంటున్నారని అన్నారు. ధరలు తగ్గించి రైతులకు న్యాయం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, బాబు, తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని శివాలయం సోమవారం భక్తులతో కళకళ లాడింది. కార్తీక మాసంలో తొలి సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే మహిళలు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో, ఉసిరి చెట్టు, రావి చెట్టు వద్ద దీపాలను వెలగించారు. ఆలయానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

మల్లూర్: కార్తీక మాస మొదటి సోమవారం సందర్భంగా మండలంలోని మల్లారం శివ పంచాయతన సహిత భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు శ్యామ్‌సుందర్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు లఘున్యాస పూర్వక పంచామత అభిషేకం, బిల్వ దళాలతో అర్చన నిర్వహించారు.

సర్వే ఫాంలో కులం పేరును సరిచేయండి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ములుగు రూరల్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజకీయ, ఆర్థిక, కుల గణన సర్వే ఫాంలో సీరియల్ నంబర్ 40లో నేతకాని కులానికి బదులుగా నేతాని అని తప్పుగా ముద్రించారు. ఫాంలో కుల సంఘం పేరును సరి చేయాలని నేతకాని కుల సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు అన్నారు. తెలంగాణ నేతకాని (మహర్) కుల హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏస్కూరి రాజమల్లు ఆదేశాల మేరకు రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సర్వే ఫాంలో సంఘం పేరు మార్చాలని సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కుల సంఘం పేరును అధికారులు స్పందించి తప్పును సరి చేయాలన్నారు. సవరించని యెడల దశల వారీగా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ కమిటీ కార్యదర్శి సునారికాని నారాయణ, రాష్ట్ర నాయకులు చల్లూరి ఎల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దీగొండ కాంతారావు, జిల్లా ఉపాధ్యక్షుడు పూసల నర్సింహరావు, జిల్లా సైనిక్ దళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్, సంతోష్, కుమ్మరి గోపి, కొడగండ్ల శ్రీనివాస్, బైరేష్, దుర్గారావు, భిక్షపతి, నాగార్జున్, బాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కుమారుడిని అప్పగించిన పోలీసులు



హర్షవర్ధన్‌ను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్‌రావు

ములుగు: తల్లి అనుసరిస్తూ బయటికి వెళ్లిన కుమారుడు తప్పిపోయాడు. ఫిర్యాదు చేసిన గంటలోనే పోలీసులు గాలించి కుమారుడిని తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన ములుగులో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై కథనం ప్రకారం.. మంగపేటకు చెందిన అట్టం తిరుమల–రాకేష్ దంపతులు గత కొంత కాలంగా ములుగులో అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీరికి ఒక కుమార్తె, కుమారుడు హర్షవర్ధన్ ఉన్నారు. కూతురికి జ్వరం రావడంతో సోమవారం తల్లి తిరుమల ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లింది. కుమారుడు హర్షవర్ధన్ తల్లిని అనుసరించుకుంటూ వెళ్లి మధ్యలో దారి తప్పాడు. చికిత్స అనంతరం ఇంటికి వెళ్లిన తల్లికి కుమారుడు కనిపించ లేదు. ఇదే సమయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం గుర్తుతెలియని బాలుడు రోడ్డుపై తిరుగుతున్నాడని పోలీసులకు సమాచారం అందించాడు. స్పందించిన ఎస్సై వెంకటేశ్వర్‌రావు బాలుడిని గుర్తించాలని కానిస్టేబుల్ రజనీకాంత్‌ను పంపాడు. కొద్ది సమయంలో బాలుడి తల్లిదండ్రులు అక్కడి చేరుకున్నారు. బాలుడు తమ కుమారుడేనని చెప్పగా ఎస్సై సమక్షంలో అప్పగించారు. ఎస్సై మాట్లాడుతూ పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి తాళం



బూటారంలో అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేస్తున్న మహిళలు

- స్థానికురాలినే టీచర్‌గా నియమించాలని నిరసన

ఏటూరునాగారం: మండలంలోని బూటారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి స్థానిక మహిళలు సోమవారం తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. బూటారంలోని అంగన్‌వాడీ టీచర్ ఇటీవల మృతి చెందగా తాడ్వాయి మండలం రంగాపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. అలాగే మానసపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్ పదవీ విరమణ పొందగా ఆ సెంటర్‌కు పప్కాపురం గ్రామానికి చెందిన టీచర్‌ను బదిలీ చేశారు. దీంతో ఆ విషయం తెలుసుకొని స్థానికులకు సోమవారం బూటారం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి అందులో ఉన్న చిన్నారులను బయటకు పంపించి తాళం వేశారు. స్థానిక గ్రామాల్లో అర్హులున్నప్పటికీ కొత్త వారిని ఉద్యోగ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయకుండా బదిలీ చేయడం ఏమిటని ఐసీడీఎస్ అధికారులను ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కేటాయించిన ప్రాంతంలో వేరేవార్గానికి చెందిన వారిని ఎలా బదిలీపై భర్తీ చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న సీడీపీఓ ప్రేమలత సెక్టార్ సూపర్‌వైజర్ ఆఫ్రీన్‌ను బూటారం వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ మేరకు సూపర్‌వైజర్ బడిని సందర్శించి స్థానికులతో మాట్లాడి బడితాళం తెరిపించారు.

అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గొత్తికోయలతో మాట్లాడుతున్న ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట: అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు. మండల పరిధిలోని గొత్తికోయగూడెంను సిబ్బందితో కలిసి ఎస్సై సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడెంలోని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానం గల వ్యక్తులు గుంపులో ఉన్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గుంపులో ఉన్న వారికి ఎవరికైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే ఆస్పత్రిలో చూపించుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే పస్రా పోలీసులను సంప్రదించాలని అన్నారు.

ఆంక్షలు లేకుండా కొనాలి

గోవిందరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రకటించిన 33 రకాల సన్న ధాన్యాన్ని ఎలాంటి కొత్త ఆంక్షలు లేకుండా కొనాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పస్రా గ్రామంలో సోమవారం సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఇప్పటికే రైస్ మిల్ అసోసియేషన్ వారు సన్న ధాన్యం మిల్లింగ్ చేయలేమని ప్రభుత్వ అధికారులను వినతి పత్రాలు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వమే మిల్లర్లతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ఆలస్యంగా ఏర్పాటు చేస్తున్నారు. సన్న ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక మిషన్‌లను ఏర్పాటు చేసి పరిశీలించి కొంటామని చెప్పడంలో అంతర్యం ఏమిటని అన్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, వాసు, రఘుపతి, చిట్టిబాబు, తీగల ఆదిరెడ్డి, ఎండి దావుద్, శ్రీను, రాజేష్, గఫూర్, చిన్న, చిరంజీవి, మండల కార్యదర్శి సోమ మల్లా రెడ్డి, నాగరాజు, చంద్రా రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుదర్శన్ రావు

దేశంలో బీజేపీకి అత్యధిక సభ్యత్వం

భూపాలపల్లి రూరల్: దేశంలో అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని, భూపాలపల్లి నియోజకవర్గంలో సభ్యత్వాన్ని విరివిగా చేయాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని 7వ వార్డు 2 క్వార్టర్స్‌లో సోమవారం బీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంబాల రాజయ్య ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కీర్తిరెడ్డి బీసీ మోర్చా నాయకులకు సభ్యత్వం పెరుగుదలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశానికి రాష్ట్ర నాయకులు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జగ్గయ్య కిరణ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబశివరావు, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు నాంపల్లి కుమార్, నాయకులు చెక్క శంకర్, దుప్పటి భద్రన్న, ప్రణయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ములుగు రూరల్: అటవీ జంతువుల కారణంగా పంటలు నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు గోవింద్‌నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం అటవీ శాఖ రేంజ్ అధికారి డోలి శంకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని పత్తిపల్లి, దేవగిరిపట్నం, పోట్లాపూర్, జగ్గన్నపేట గ్రామాల్లో అడవి పందుల కారణంగా వరి, పత్తి పంటలు ధ్వంసమవుతున్నాయని అన్నారు. చేతికి అదే సమయంలో పంటలు నష్టపోవడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. శాఖపరంగా రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుడు పాలెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



బియ్యం, నగదు అందజేస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆకులవారి ఘణపురం ప్రాంతానికి చెందిన వావిలాల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్నె సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ ఉపాధ్యక్షుడు మామిడి రాంబాబు, మండల మహిళా కోఆర్డినేటర్ గికురు భాగ్య, కిరణ్, గోపాల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుక్కల రాములు పాల్గొన్నారు.

'అభివృద్ధిని ఓర్వలేక ఆరోపణలు'

కాటారం: కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్చుకోలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జరిగిన సంఘటనను బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మండల వైద్యాధికారిణి తన సొంత మండలానికి చెందిన ప్రజలకు సేవ చేయాలని ఇక్కడకి వచ్చారని తెలిపారు. ఓ దళిత మహిళ వైద్యురాలిపై బీఆర్ఎస్ నాయకులు కక్ష కట్టి ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.

'మోసం చేస్తే క్షమించేది లేదు'

చిట్యాల: అరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు సెంటర్లకు తీసువచ్చిన రైతులను మోసం చేస్తే ఎంతటి వారినైనా క్షేమించేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణారావు అన్నారు. సోమవారం మండలంలోని శాంతినగర్‌లోని అంజనేయ అగ్రో ఇండస్ట్రీస్‌లో సీసీఐ పత్తి కోనుగోలు సెంటర్, మండలంలోని కైలాపూర్ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీబాల మురగన్ కాటన్ ఇండస్ట్రీస్‌తో పాటు సీసీఐ పత్తి కొనుగోలు సెంటర్లను ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీ బాలమురగన్ కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం నియోజకవర్గ పరిధి మండలాల్లోని ప్రభుత్వ భూమిలో పత్తి ఇండస్ట్రీస్ నిర్మించడానికి ఎవరైనా ముందుకు వస్తే వారికి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు గుమ్మడి శ్రీదేవి సత్యం, గుంటోజు కిష్టయ్య, చిట్యాల, టేకుమట్ల మాజీ జెడ్పీటీసీలు ఓరం సమ్మయ్య, పులి తిరుపతిరెడ్డి ఉన్నారు.